## యౌవ్వనులకు మరియు పెద్దలకు

# మిషను పొలపు వార్తలు

## దక్షిణ పసిఫిక్ డివిజను




## మొదటి త్రైమాసము

## జనవరి, ఫిబ్రవరి, మార్చి - 2026

అనువాదం :

**డాఫోడిల్ & ఎమరాల్డ్**

# విషయసూచిక

**వాలిస్ మరియు పుటునా న్యూకాలెడోనియా**

1వ నివేదిక - **నా సరికొత్త జీవితం** ........ **5**

జనవరి 3

2వ నివేదిక -**నా తాతగారి దేవుడు** ........ **8**

జనవరి 10

3వ నివేదిక - **కీలకమైన మలుపు** ........ **10**

జనవరి 17

**వనాటు**

4వ నివేదిక - **ఇక్కడ వైఫల్యం లేదు** ........ **13**

జనవరి 24

**ఫిజి**

5వ నివేదిక -**దేవునికి జీవితకాల పరిచర్య** ........ **15**

జనవరి 31

6వ నివేదిక - **దేవుడు నన్ను యెన్నడు విడువడు** ........ **18**

ఫిబ్రవరి 7

7వ నివేదిక -**బాధ ద్వారా పిలువబడెను** ........ **24**

ఫిబ్రవరి 14

8వ నివేదిక -**ఆరాధన కోసం ఒక గృహం** ........ **24**

ఫిబ్రవరి 21

9వ నివేదిక - **ఫిజి నుండి ఫ్రంట్‌లైన్స్ వరకు** ........ **27**

ఫిబ్రవరి 28

10వ నివేదిక -**నిరీక్షణ పునరుద్ధరించబడెను** ........ **30**

మార్చి 7

**పాపువా న్యూగినియా**

11వ నివేదిక - **అడవికి సువార్తను తీసుకెళ్లడం** ........ **33**

మార్చి 14

12వ నివేదిక - **వీధులలో బోధించు బోధకుడు** ........ **36**

మార్చి 21

13వ నివేదిక - **ఒక కాలు ఉన్న వ్యక్తి** ........ **38**

మార్చి 28

## సంపాదక కార్యనిర్వహణ వర్గము

| | | |
|---|---|---|
| లారీ ఫాల్వో | : | తాత్కాలిక సంపాదకుడు |
| గ్రేస్‌లిన్ బాన్ లాయిడ్ | : | తాత్కాలిక సంపాదకులు |
| వెండీ ట్రిమ్ | : | సహాయ సంపాదకులు |
| ఎమిలి హార్డింగ్ | : | కూర్పు డిజైనింగు |

## ఎడ్వెంటిస్టు సేవ శాఖ కార్యాలయం

| | | |
|---|---|---|
| గేరీ క్రాజ్ | : | డైరెక్టరు |
| రిక్ కాజియురా | : | సమాచార డైరెక్టరు |
| గ్రెగరీ విట్‌సెట్ | : | ప్రణాళిక డైరెక్టరు |
| చన్‌మిన్ చంగ్ | : | గ్లోబల్ మిషన్ సెంటర్స్ డైరెక్టరు |

## సమాచార శాఖ కార్యవర్గం

| | | |
|---|---|---|
| లారీ ఫావ్లో | : | సంపాదకులు, మిషను పొలపు |
| రికీ ఒలీవరాస్ | : | వీడియో ప్రొడ్యూసర్ |
| కేలబ్ హోకెన్‌సన్ | : | వీడియో ప్రొడ్యూసర్ |
| జాషువా సాగల | : | వీడియో ప్రొడ్యూసరు |
| ఎర్లీ సైమన్ | : | ప్రాజెక్టు మేనేజరు |

వెబ్‌సైట్ : www.adventist.mission.org.


# ప్రియమైన సబ్బాతు బడి నాయకులకు

ఈ త్రిమాసం యొక్క మిషన్ పొలపు వార్తలు దక్షిణ పసిఫిక్ డివిజన్ నుండి వచ్చుచున్నవి. దక్షిణ పసిఫిక్ డివిజన్, 19 దేశాలు మరియు భూభాగాలలో నున్న సెవెంత్–డే అడ్వెంటిస్ట్ చర్చి పరిచర్యను పర్యవేక్షిస్తుంది:

దక్షిణ పసిఫిక్ డివిజన్ నందు – అమెరికన్ సమోవా, ఆస్ట్రేలియా, కుక్ దీవులు, ఫిజి, ఫ్రెంచ్ పాలినేషియా, కిరిబాటి, నౌరు, న్యూ కాలెడోనియా, న్యూజిలాండ్, నియు, పాపువా న్యూ గినియా, పిట్‌కైర్న్, సమోవా, సోలమన్

దీవులు, టోకెలావ్, టోంగా, తువాలు, వనాటు మరియు వాలిస్ మరియు ఫుటునా దేశాలు కలవు.

ఈ ప్రాంతంలో 45.5 మిలియన్ల మంది ప్రజలు నివసిస్తున్నారు, వీరిలో 8,24,647 ( ఎనిమిది లక్షల ఇరవైనాలుగు వేల ఆరు వందల నలభై యేడు) మంది అడ్వెంటిస్టులు ఉన్నారు. అనగా, ప్రతి 55 మందికి ఒక అడ్వెంటిస్ట్ నిష్పత్తి లో ఉన్నారు. .

ఈ త్రిమాసం యొక్క 13 వ సబ్బాతు కానుకలలో కొంత భాగం వాలిస్ మరియు ఫుటునా, పాపువా న్యూ గినియా, సోలమన్ దీవులు మరియు వనాటులలోని నాలుగు ప్రాజెక్టులకు సహాయము చేయుటకు వినియోగించబడును.

ఈ త్రిమాసం యొక్క పదమూడవ సబ్బాతు కానుకలను , క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్ అని కూడా

పిలుస్తారు, ఇది దక్షిణ పసిఫిక్ డివిజన్‌లోని నాలుగు ప్రాజెక్టులకు సహాయము అందిస్తున్నది.

- 1. సెంటర్ ఆఫ్ ఇన్‌ఫ్లూయెన్స్, వాలిస్ ఐలాండ్
- 2. ఒమౌరా అడ్వెంటిస్ట్ స్కూల్ ఆఫ్ మినిస్ట్రీ, కైనాంటు, పాపువా న్యూ గినియా
- 3. చిన్నపిల్లల కొరకు హెల్త్ ప్రాజెక్ట్, సోలమన్ దీవులు
- 4. చిన్నపిల్లల కొరకు హెల్త్ ప్రాజెక్ట్, వనాటు

ఇట్లు
క్రీస్తునందు మీ సేవకులు
**ఆండ్రూ మెక్‌ఛెస్నీ**
**సంపాదకులు, మిషను పొలపు వార్తలు**





# నా సరికొత్త జీవితం

హయసింథే -న్యూ కాలెడోనియా

"అమ్మా, రేపు కూడా మనం తిరిగి ఇక్కడికి రావచ్చా?" మా ఇద్దరు చిన్న పిల్లలు పెద్ద చిరునవ్వులతో అడిగారు.

అది మొట్ట మొదటిసారిగా మేము ఎడ్వెంటిస్ట్ సువార్తసభలలో పాల్గొన్నాము. మా మెయిల్‌బాక్స్‌లో ఎడ్వెంటిస్ట్ సువార్తసభలకు సంబంధించిన కరపత్రాలను చూశాము కానీ అక్కడికి వెళ్లాలని అనుకోలేదు. అయితే ,ఆ ఎడ్వెంటిస్ట్ సువార్తసభలకు ఒక స్నేహితుడు మమ్మల్ని ఆహ్వానించాడు, కాబట్టి మేము అక్కడికి మర్యాదపూర్వకంగా వెళ్ళాము. . మేము ఇంటి నుండి ఎడ్వెంటిస్ట్ సువార్తసభలకు బయలుదేరే ముందు, నేను మరియు నా భర్త బ్రూనో, ఒకరితో ఒకరం, "మనం ఎడ్వెంటిస్ట్ సువార్తసభలలో చెప్పే వాటిని మనం కేవలం వినడానికి మాత్రమే వెళుతున్నాము. అంతే." అని చెప్పుకున్నాము.

కానీ అక్కడ మేము ఊహించనిది జరిగింది.

మా పిల్లలు ఎడ్వెంటిస్ట్ సువార్తసభలలో తమ స్నేహితులను చూశారు మరియు కొంతమంది కొత్త స్నేహితులు కూడా ఏర్పడ్డారు . వారందరూ సరదాగా గడిపారు!

ఎడ్వెంటిస్ట్ సువార్తసభ ముగిసిన తర్వాత, మేము అక్కడే ఉండి స్నేహపూర్వకంగా ఉన్న వ్యక్తులతో మాట్లాడుతూ వెచ్చని హెర్బల్ టీ తాగాము. దేవుడు వారి జీవితాలను ఎలా మార్చాడో వారు వారి జీవిత అనుభవాలను మాకు చెప్పారు మరియు మమ్మల్ని మళ్ళీ ఎడ్వెంటిస్ట్ సువార్తసభలలో తిరిగి రమ్మని ఆహ్వానించారు.

రోజులు గడిచేకొద్దీ మరియు మేము మరిన్ని ఎడ్వెంటిస్ట్ సువార్తసభలకు హాజరవుతున్నప్పుడు, మా పిల్లలు ఎడ్వెంటిస్ట్ పాస్టర్ బోధించుచున్న ప్రసంగాలను ఇష్టపడ్డారని చెప్పారు. కొన్నిసార్లు, వారు సరిగా వినడం లేదని అనిపించింది, కానీ వారు నేర్చుకున్న దాని గురించి ఎల్లప్పుడూ చెబుతూ ఉంటారు. దేవుడు ప్రపంచాన్ని సృష్టించిన విధానం, ప్రకృతిలోని అద్భుతమైన విషయాల గురించి చెప్పిన మాటలు వారి మనసులకు నిజంగా నచ్చాయి.

నేను కూడా ఆ యా విషయాలను గురించి చాలా ముగ్ధురాలినయ్యాను. గాయక బృందం వారు పాడిన పాటలు నా కళ్ళలో నీళ్లు తెప్పించాయి. పాస్టర్ గారు ఎప్పుడూ

కూడా తాను బోధించినంత మాత్రాన వాక్యమును నమ్మవద్దని మాకు చెప్పేవాడు. మనం బైబిల్ చదివి దేవుని వాక్యం నుండి నేర్చుకోవాలని ఆయన కోరుకున్నాడు. నాకు అది నచ్చింది.

నేను మా చర్చికి వెళ్లి తరచుగా ప్రార్థించినప్పటికీ, మేము ఎడ్వెంటిస్ట్ మీటింగులలో నేర్చుకుంటున్నది చాలా భిన్నంగా మరియు ప్రత్యేకమైనదిగా అనిపించింది.

మీటింగుల రెండవ వారంలో ఒక రోజు, ఎవరైనా బాప్తిస్మం తీసుకోవాలనుకుంటున్నారా అని పాస్టర్ అడిగాడు. మాకు ఆశ్చర్యం కలిగించే విధంగా, మా కుమారుడు, "నాన్న, అమ్మ, నేను బాప్తిస్మం తీసుకోవాలనుకుంటున్నాను" అని అన్నాడు.

మేము ఆశ్చర్యపోయాము. మేము ఇంకా ప్రతిదీ అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా, అతని చిన్న హృదయం దేవుడిని తెలుసుకోవాలని ఉత్సాహంగా ఉంది.

బాప్తిస్మం తీసుకోవడం చాక్లెట్ బార్ కొనడం లాంటిది కాదని, అది ఒక ముఖ్యమైన నిర్ణయం అని నేను అతనికి చెప్పాను. కానీ దేవుడు చేసినట్లుగా అతని హృదయాన్ని నేను తెలుసుకోలేదని నేను గ్రహించాను.

దేవుడు నా హృదయంపై కూడా పని చేస్తున్నాడు, కానీ నేను యోగ్యురాలిని అని భావించలేదు. ఎవరైనా ముందుకు వచ్చి బాప్తిస్మం తీసుకోవాలని పాస్టర్ మళ్ళీ అడిగినప్పుడు, నేను వెళ్లాలనుకున్నానుకానీ నేను కదలలేకపోయాను. నాకు తగినంత "పరిశుద్ధత" ఉన్నట్లు అనిపించలేదు.

ఆ రాత్రి, నేను ప్రార్థించి ఒంటరిగా ఏడ్చాను. "ప్రభూ, నేను ఏమి చేయాలి? నేను బాప్తిస్మం తీసుకోవాలనుకుంటున్నాను." నేను దేవునితో మాట్లాడినప్పుడు, నాకు శాంతి భావన కలిగింది మరియు నేను సిద్ధంగా ఉన్నానని నాకు తెలుసు.

మరుసటి రోజు ఉదయం, నేను నా బ్యాగులో ప్రత్యేకంగా తెల్లటి దుస్తులు మరియు టవల్ సర్దుకున్నాను. నా భర్త మా పెద్ద పిల్లలతో కలిసి పడవ ప్రయాణం కోసం బయలుదేరుతుండగా నేను ఆయనకు వీడ్కోలు చెప్పాను. తరువాత, మా ఇద్దరు చిన్న కుమారులు, మా మేనల్లుడు మరియు మా మేనకోడలితో కలిసి మీటింగుకు బయలుదేరాను.

నేను మీటింగులో ఒంటరిగా కూర్చున్నాను, నా బుగ్గల మీదుగా కన్నీళ్లు కారుతున్నాయి. ఒక పెద్ద వయసులో ఉన్న దంపతులు నన్ను చూసి దయతో నా దగ్గరకు వచ్చారు.

"నేను బాప్తిస్మం తీసుకోబోతున్నాను," అని నేను ప్రారంభించాను, "కానీ నా కుటుంబంలో ఎవరికీ తెలియదు."

వారు హృదయపూర్వకంగా నన్ను కౌగిలించుకున్నారు. అది నాకు మంచి అనుభూతినిచ్చింది. పాస్టర్ ప్రజలను బాప్తిస్మం తీసుకోవాలని పిలిచినప్పుడు నేను లేచి నిలబడ్డాను. నేను ఏడుస్తూ ముందు వైపు నడిచాను కానీ విచారం నుండి కాదు. నా హృదయం యేసు పట్ల ప్రేమతో నిండిపోయింది. నేను బాప్తిస్మం తీసుకోవడం చూసినప్పుడు నా పిల్లలు ఆనందంతో గంతులు వేశారు. నేను నీటి నుండి బయటకు వచ్చిన తర్వాత వారు నన్ను గట్టిగా కౌగిలించుకున్నారు.

సముద్రంలో చాలా దూరంలో ఉన్న , నా భర్త హృదయంలో ఏదో అనుభూతి చెందాడు. నా నిర్ణయం గురించి నేను ఆయనకు చెప్పలేదు, కానీ అతను మా కొడుకుల వైపు తిరిగి, "మీ తల్లి బాప్తిస్మం తీసుకుంటోంది" అని అన్నాడు.

ఆ రోజు నుండి, నేను విశ్వాసంలో పెరిగాను. నేను చర్చికి వెళ్లి సబ్బాతు బడిలో బైబిల్ చదవడం ఆనందిస్తాను. నా కుటుంబం మొత్తం ఒకరోజు బాప్తిస్మం తీసుకోవాలని కూడా ఎంచుకుంటారని నేను ఆశిస్తున్నాను.

నాకు ఇచ్చిన భర్తను బట్టి యేసుప్రభువుకు కు నేను కృతజ్ఞురాలిని. సబ్బాతు పాటించకుండా ఆయన నన్ను ఆపలేదు. నేను ఇటీవల అతనిని అడిగాను, "దేవుని గురించి మీరు ఎలా భావిస్తున్నారు?"

అతను ఇలా అన్నాడు, "నేను క్రైస్తవుడిలా భావిస్తున్నాను. నేను యేసును నమ్ముతాను మరియు నీ విశ్వాసం నన్ను ప్రోత్సహిస్తుంది."ఇప్పుడు, నేను, నా మాటలు, చర్యలు మరియు ప్రేమ ద్వారా దేవుడు ఎవరో ఇతరులకు తెలియచేయు విధంగా జీవించడానికి నేను ప్రయత్నిస్తాను.

మీ 13వ సబ్బాతు కానుకలను, "క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్" అని కూడా పిలుస్తారు, ఇది హయాసింథే వంటి వ్యక్తుల జీవితాలపై శాశ్వత ప్రభావాన్ని చూపుతుంది. ఇది వాలిస్ సెంటర్ అఫ్ ఇన్ఫ్లుయెన్స్ (ప్రభావ కేంద్రాన్ని) స్థాపించడంలో సహాయపడుతుంది, ఇది ఎడ్వెంటిస్టులు న్యూ కాలెడోనియా మిషన్ ప్రాంతంలోని ప్రజలతో అవగాహన మరియు స్నేహసంబంధాలు ఏర్పరచుకొనుటకు సహాయపడుతుంది.

–హయసింథే శాంటినో